


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 02 ఆగస్టు 2025 పేజీలు 06


# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీవన్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక



ఆరోగ్య కేంద్రం, గంగిపల్లి గ్రామంలోని పల్లె దవాఖానా, కుందారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

మిగితా... 2లో

## విద్యతో పాటు విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలంలోని గన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించి పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యాభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని, నాణ్యమైన విద్య బోధన చేయాలని తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల వివరాలు, గైర్హాజరు వివరాలు, వారు పాఠశాలకు రాకపోవడానికి గల కారణాలను తెలుసుకొని విద్యార్థుల హాజరు, విద్య అబ్యాసనపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలపై ఇప్పటినుండే సన్నద్ధం



చేయాలని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో 93 మంది బాల కార్మికులకు విముక్తి

- ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం
- జిల్లావ్యాప్తంగా 28 కేసుల నమోదు - 86 బాలురు,7 బాలికలను రక్షించిన యంత్రాంగం.



- ఎస్పీ అఖిల్ మహాజన్

( వివరాలు 2లో )

## రైతులకు అవసరమైన అన్ని ఎరువులను అందుబాటులో ఉంచాలి

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**సారంగాపూర్, ఆగస్టు01,సూర్య మేజర్ న్యూస్ :** సారంగాపూర్ మండలం చించోలి.బి గ్రామంలోని డిసిఎంఎస్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఏర్పాటు చేసిన స్టాక్ బోర్డును పరిశీలించారు. తప్పకుండా ప్రతిరోజు రైతులకు ఎరువుల దుకాణంలో అందుబాటులో ఉన్న యూరియా ఇతర ఎరువుల



వివరాలు అర్థమయ్యేలా స్పష్టంగా స్టాక్ బోర్డులను ప్రదర్శించాలన్నారు. ఎరువులు అమ్మకానికి సంబంధించి రసీదులను తనిఖీ చేశారు. అన్ని రసీదులను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు నష్టం కలిగించే విధంగా ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ, గడువు తీరిన ఎరువులను విక్రయించవద్దని హెచ్చరించారు.గ్రామానికి చెందిన పలువురు రైతులతో మాట్లాడుతూ, రైతులు సాగు చేస్తున్న పంటలు, వారికి అవసరమైన ఎరువుల వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఫర్టిలైజర్ దుకాణాలలో అన్ని పంటలకు సరిపడిన మేరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని వారికి చెప్పారు. ఎరువుల విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. పంటలకు అవసరమైన మోతాదులో మాత్రమే ఎరువులను వేయాలన్నారు.

మిగితా. 2లో

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి-మాజీ మంత్రి జోగు రామన్న

**బేల,ఆగస్టు 1, సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గార్డెన్లో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యకర్తల, నాయకుల సమావేశంలో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొని మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం నర పూర్తీ అయిన ఆరు గ్యారెంటీలలో ఒక్కటి కూడా సంపూర్తిగా అమలు చేయకపోవడం వారి అసమర్థతకు నిదర్శమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రౌతు మనోహర్,మండల పార్టీ అధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి,యాసం నర్సింగరావు,ప్రహ్లాద్,గంభీర్ ఠాక్రే, సతీష్ పవర్, మాస్కె తేజరావు, విప్పిన్ కోడె తదితరులు పాల్గొన్నారు.



## క్రిమిసంహారక మందు చల్లిన గడ్డి తిని 3 గేదెలు మృతి

**కడెం, ఆగస్టు 1,సూర్య మేజర్ న్యూస్ :** క్రిమిసంహారక మందు చల్లిన గడ్డి తిని 3 గేదెలు మృతి చెందినట్లు కడెం మండల వెటర్నరీ వైద్యురాలు డాక్టర్ సౌందర్య తెలిపారు. శుక్రవారం కడెం



మండలంలోని ధర్మాజీపేట్ గ్రామంలో క్రిమిసంహారక మందు చల్లిన గడ్డి తిని పరిస్థితి విషమించిన 3 గేదలను మండల పశువైద్య సిబ్బందితో కలిసి అమే పరిశీలించి వైద్య చికిత్సలు అందించారు.

మిగితా.... 2లో

## విద్యారంగాన్ని, బలోపేతం చేస్తూ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని రాజీవ్నగర్లో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పాఠశాలలో వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, ఆహారం నాణ్యత,



పరిసరాలు, ఆరోగ్య కేంద్రంలో వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

మిగితా.. 2లో

సూర్య
www.suryaa.com
శనివారం 02 ఆగస్టు 2025

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...



వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు.జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గంగిపల్లి పల్లె దవాఖానాలో విధులకు గైర్హాజరైన వైద్యులు, సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గంగిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ. ఇండ్ల పథకంలో అర్హులైన వారికి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని, పథకం లబ్ది పొందిన లబ్దిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, బిల్లులు త్వరగా మంజూరు అవుతాయని తెలిపారు. జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, పరిసరాలతో పాటు అదనపు భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబో విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న అదనపు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైన అన్ని ఎరువులను
# అందుబాటులో ఉంచాలి
### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మొదటి పేజీ తరువాయి...

అధిక యూరియా వేయడం వల్ల పంటల దిగుబడి పెరుగుతుందనేది అపోహ మాత్రమే అని చెప్పారు. అధిక ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గి పంట దిగుబడి తగ్గిపోతుందని వివరించారు. అనంతరం సారంగాపూర్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల దుకాణంలోని స్టాక్ బోర్డును పరిశీలించారు. యూరియా, డిఏపి అమ్మకాలకు సంబంధించిన రసీదులను పరిశీలించి, ప్రతి అమ్మకానికి సంబంధించిన రసీదును సంబంధిత రైతుకు కచ్చితంగా అందించాలని అన్నారు. పురుగుల మందు లేబుళ్లను పరిశీలించి, గుర్తింపు పొందిన సంస్థలు తయారు చేసే పురుగుల మందులను మాత్రమే రైతులకు విక్రయించాలని అన్నారు. గడువు తీరిన, నకిలీ మందులను విక్రయించవద్దని అన్నారు. సంబంధిత అధికారులు అంతా ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలను తనిఖీలు చేస్తూ ఉండాలని ఆదేశించారు.ఈ తనిఖీలలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో 93 మంది బాల కార్మికులకు విముక్తి.
### - ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం
### - జిల్లావ్యాప్తంగా 28 కేసుల నమోదు
### - 86 బాలురు,7 బాలికలను రక్షించిన యంత్రాంగం.
### - ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ఆపరేషన్ ముస్కాన్ పేరుతో నెలరోజుల పాటు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా 93 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు మరియు వసతి గృహాలకు చేర్చి బాల కార్మికుల వ్యవస్థను నాశనం చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ ను విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆపరేషన్ ముస్కాన్ నందు జిల్లావ్యాప్తంగా 93 మంది పిల్లలను రక్షించినట్టు అందులో 70 మంది పిల్లలను తల్లిదండ్రులకు 23 మంది పిల్లలను వసతి గృహాలకు తరలించి సొంత వారికి అప్పగించినట్లు తెలిపారు. 93 మంది పిల్లలలో 86 మంది బాలురు ఏడుగురు బాలికలు ఉన్నట్టు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 28 కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల వారు ఇందులో 26 మంది ఉన్నట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా జిల్లా వెల్ఫేర్ కమిటీ కార్మిక శాఖ, విద్యాశాఖ, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, వైద్య శాఖ, మరియు ఎన్జీవోల సహకారంతో జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ ను విజయవంతం చేసి బాల కార్మికులను గుర్తించి తగు చర్యలను తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా రెస్క్యూ చేసిన వారిలో హోటల్లలో, భవన నిర్మాణాలలో, ఇటుక బటీలలో పనులలో ఉన్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అందజేసి అవగాహన కల్పించడం జరిగిందని బాలలను బడులకు పంపాలని తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల వారికి విడతలవారీగా వారి సొంత స్థలాలకు చేర్చి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. చట్ట ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నెల రోజులపాటు కొనసాగిన ఈ ఆపరేషన్ ముస్కాన్ తో ఆగకుండా సంవత్సరం పాటుగా బాల కార్మికులు కనబడినట్లయితే వెంటనే డయల్ 100 ద్వారా తెలియజేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## క్రిమిసంహారక మందు చల్లిన గడ్డి తిని 3 గేదెలు మృతి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రిమిసంహారక మందు చల్లిన గడ్డి తిన్న లక్షణాలతో ఇప్పటివరకు వేరువేరు రైతులకు చెందిన 3 గేదలు మృతి చెందాయని మరో మూడింటి పరిస్థితి విషమంగా ఉందన్నారు. మృతి చెందిన ఒక గేద పంచనామ నిర్వహించి మృతికి గల కారణాలపై శాంపిల్స్ ఆదిలాబాద్ ల్యాబ్ కు పంపిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. రోజు మాదిరి గేదెల మంద మేతకు వెళ్ళిన ప్రాంతంలో క్రిమిసంహారక మందు చల్లిన గడ్డి లేదా ఆకులను తినడంతోనే గేదలు మృతి చెంది ఉండవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజేశ్వర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం

**సిరికొండ ,ఆగస్టు 1 ,సూర్య మేజర్ న్యూస్**

తల్లి పాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లి పాలు పట్టించాలని అంగన్వాడీ టిచర్ రాణి అన్నారు శుక్రవారం సిరికొండ



మండల కేంద్రంలో సెక్టార్ 2లో అంగన్వాడీ లో తల్లి పాలు వారోత్సవాలు నిర్వహించారు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు అరు నెలల తరువాత అనుబంధం ఆహారాన్ని ఇవ్వాలని అప్పటి వరకు తల్లి పాలు మాత్రమే పట్టివ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పిల్లలు పాల్గొన్నారు.

## బదీలిపై వెళ్తున్న ఏపియంకు సన్మానం

**వాంకిడి ,ఆగస్టు 1,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండలంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఏపియం మహేష్ను ఐకేపి కార్యలయ సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. పదేళ్ల పాటు మండలంలో విధులు నిర్వర్తించి మహిళ సంఘాల అభివృద్ధి ఆయన చేసిన కృషిని కొనియాడారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా రుణాలు ఇప్పించి మహిళలు స్వయం ఉపాధి పొందేలా కృషి చేశారని, విధి నిర్వాహణలో చూపిన శ్రద్ధ. కృషి వల్లే మండలానికి జిల్లాల్లో ప్రత్యేక స్థానం లభించిందని అన్నారు. ఆనంతరం మండలానికి నూతనంగా వచ్చిన ఏపియం కోనయ్యను శాలువలతో సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపివో శ్రావణ్ కుమార్, సీసీలు, పదాధికారులు, వివోఏలు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## విద్యారంగాన్ని, బలోపేతం చేస్తూ
# ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక

మొదటి పేజీ తరువాయి...

10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి వదనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సాధించాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ అనుపత్రులు, ప్రాథమికం ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, అసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రం సరిధిలో గర్భం దాల్చిన మహిళలకు పాటించవలసిన జాగ్రత్తలు, సమయానుసారంగా చేసుకోవలసిన పరీక్షలపై అవగాహన కల్పించాలని, పోషకాహార లోపం, రక్త హీనత ఉన్న గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి ఆరోగ్య స్థితి సాధారణ స్థితికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసువత్రులలో ప్రసవం చేసుకోవాలని గర్భిణులకు వివరించడంతో పాటు సాధారణ ప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పరిశీలన
### ...సమస్యలపై దృష్టి

**భీమిని,సూర్య మేజర్ న్యూస్:**

భీమిని మండల ప్రత్యేక అధికారి వి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం ఎంపీపీ ఎస్ రాంపూర్ పాఠశాలను మరియు అంగన్వాడి స్కూల్ ని సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నా టారు, అదేవిధంగా పాఠశాల విద్యార్థులతో సమస్యల గురించి చర్చించారు, ఇంకా భీమినిలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల మధ్యాహ్న భోజనమును పరిశీలించి విద్యార్థులతో పాఠశాలలో ఉన్న సమస్యల గురించి ఆడిగి తెలుసు కున్నారు, కేజీబీవీ ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఉపాధ్యాయులకి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే ఆరవ తరగతి విద్యార్థులకు బ్లాంకెట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో బి. గంగామోహన్, ఏపీవో సత్యప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఉట్నూర్ ఐ టిడి ఏపీఓ కుష్బూ గుప్తా తన ఛాంబర్ లో వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం అమలు చేయాలని విన్నవించారు, ప్రతి వికలాంగుడికి 35 కిలోల బియ్యం ఇవ్వాలి 5% ఇంద్రమ్మ ఇల్లు సాంక్షన్ చేయాలని.165 రోజులు పని కల్పించాలని వికలాంగులు బ్యాక్లాగ్ పోస్టులు ఇప్పించాలని 100% సబ్సిడీ లోన్ ఇప్పించాలని, ఐ టి డి ఓ లో ఉన్న లోనులు మాకు అందే విధంగా చూడాలని కోరారు, అనంతరం ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ పి వి టి జి వికలాంగులు ఉన్నట్లయితే వారికి ఇందిరమ్మ ఇల్లు ఉపాధి కోసం ఏదైనా స్కీము మంజూరు చేయించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో వికలాంగులు ఎం నాగేష్ జిల్లా అధ్యక్షుడు గేడం జమున, జగతి రావు, బుచ్చన్న, సరోజ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
శనివారం 02 ఆగష్టు 2025

## ఆసిఫాబాద్ జిల్లాకు నూతన రెస్క్యూ టీమ్ పరికరాలు

**కాగజ్నగర్ ,ఆగస్టు 1, సూర్య మేజర్ న్యూస్:**

ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రెస్క్యూ టీమ్ నూతన బెలూన్స్, పడవ మరియు రెస్క్యూ టీమ్ కు సంబంధించిన పరికరాలను ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ



పాటిల్ కాంతిలాల్ సుభాష్, ఐటిడిఎ పీఓ కుష్బూ గుప్తా, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి రెస్క్యూ టీమ్ సభ్యులకు అందజేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ఆసిఫాబాద్ జిల్లాలో ప్రమాదాలు జరిగినప్పుడు నీటిలో చిక్కున్నప్పుడు వారి ప్రాణాలు కాపాడటానికి ఎంతటి త్యాగానికైనా తెగించి వారిని కాపాడటానికి ఎంత రిస్కైన తీసుకునేదే రెస్క్యూ టీమ్ అని అన్నారు. ఏదైనా నీటిలో చిక్కుకున్నప్పుడు సంబంధిత అధికారులకు సమాచారాన్ని అందించాలని ఉమ్మడి ఎమ్మెల్సీ అన్నారు.

## ఖానాపూర్ లో కార్డన్ సెర్చ్ పలు వాహనాలు సీజ్

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 1 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో శుక్రవారం ఉదయం పోలీస్ శాఖ చేపట్టిన విస్తృత తనిఖీల్లో అనుమతి పత్రాలు లేని 100 ద్విచక్ర



వాహనాలు, 5 ఆటోలు,2కార్ల ను గుర్తించి సీజచ చేశారు. ఈ సందర్భంగా సిఐ అజయ్ మాట్లాడుతూ కాలనీలో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని, గంజాయి, సైబర్ క్రైమ్, స్పిడ్ డ్రైవింగ్ వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాహుల్ గైక్వాడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**సారంగాపూర్,ఆగస్టు 2, సూర్య మేజర్ న్యూస్**

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,జిల్లా అటవీ అధికారి నాగిని భాను అన్నారు.మండలంలోని అడెల్లి గ్రామ శివారు నందనవనంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు, అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలను నాటినట్లు ఆమె



తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని సమతుల్యం చేయడానికి మొక్కల పెంపకం అనివార్యమని,ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో, మరియు ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమాన్ అలీ,సారంగాపూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది,అడెల్లి ఆలయ చైర్మన్ బోజా గౌడ్,మాజీ జెడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,నిర్మల్ అటవీ క్షేత్ర అధికారి రామకృష్ణ రావు,టాస్క్ ఫోర్స్ నిర్మల్ అటవీ క్షేత్రాధికారి వేణుగోపాల్,బైంసా ఎఫ్ఆర్వో రమేష్ రాథోడ్,సారంగాపూర్ మండల అటవీ ఉప క్షేత్రాధికారి నాజిర్ ఖాన్,నిర్మల్ అటవీ ఉప క్షేత్ర అధికారి సంతోష్,అటవీ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల ఉపాధ్యాయునికి ఘనంగా స్వాగతం

**నిర్మల్,ఆగస్ట్ 01,సూర్య మేజర్ న్యూస్**

సోన్ మండలంలోని సిద్దులకుంట ఉన్నత పాఠశాలకు వెల్మమ్ బొప్పారం ఉన్నత పాఠశాల నుండి ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా పాఠశాలలో చేరిన ఆంగ్ల ఉపాధ్యాయులు లింగారెడ్డికి ఉపాధ్యాయులు,విద్యార్థులు పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయులు టి.నరేందర్, ఉపాధ్యాయులు కడారి దశరథ్,భూమా రెడ్డి,బి.నరెందర్,ముర్తూజాఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమ పథకాలు అమలులో దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రజా ప్రభుత్వం

### -ఎమ్మెల్సీ దండే విఠల్

**కౌటాల 1ఆగస్టు సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే జాయింట్ కలెక్టర్ డేవిడ్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల గార్లతో కలసి నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు అమలు విషయంలో ప్రజా ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది అని అన్నారు. అలాగే గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. నేడు ప్రజ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు వస్తాయన్నారు పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం ప్రజా ప్రభుత్వం నిత్యం పాటు పడుతోందన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళా సమాఖ్య సంఘాల ద్వారా మహిళలకు అద్దె బస్సులను ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కొమరం మంతయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య, తహసీల్దార్ ప్రమోద్, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఆర్ బి వి ఆర్ ఆర్ డైరెక్టర్ అభిలాష్ బిస్త్

**శ్రీరాంపూర్, ఆగస్టు 01, సూర్య మేజర్ న్యూస్:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను, ఆర్ బి వి ఆర్ ఆర్ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ ఐపీఎస్. అడిషనల్ డీజీ సందర్శించడం జరిగింది. మొదటగా పోలీస్ స్టేషన్ చేరుకొన్న మేడమ్ ని బాధితులు వచ్చినప్పుడు ఏ విధంగా వారిని రిసీవ్ చేసుకుంటున్నారు, వారి సమస్యలు ఏ విధంగా తెలుసుకుంటున్నారు అని అడిగి తెలుసుకోవడం జరిగింది. పోలీస్ స్టేషన్ లోని రూమ్స్, లాకప్, విమెన్, మెన్ బ్యారక్ పరిసరాలను, వాష్ రూమ్స్ పరిశీలించారు, టెక్నికల్ రూం, సిసి కెమెరాల పని తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎల్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం, బాధితుల ఫిర్యాదు పై సత్వరం స్పందించి సేవలు అందించాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిసరాల శుభ్రత,







జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్, ఎస్సై సంతోష్ లు మేడం కి మొక్కలు అందజేసి స్వాగతం పలకడం జరిగింది. అనంతరం ఏఆర్ మహిళా సాయిధ దళ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి, అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రిసెప్షన్ సెంటర్ ను సందర్శించి, రిసెప్షన్ డ్యూటీలు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందితో మాట్లాడి తీరు గురించి అధికారులను అడిగి




వాతావరణం, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన వసతుల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడం వెంట మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్, ఆర్ ఐ సంపత్, శ్రీరాంపూర్ ఎస్సైలు సంతోష్, లక్ష్మి ప్రసన్న తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నస్పూర్, ఆగస్టు 01, సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మంచిర్యాల ఆర్ఎం దాముక ప్రభుదాస్ అన్నారు.నస్పూర్లోని మెప్మా కార్యాలయంలో సీతారాం పల్లి శాఖ, మెప్మాల ఆధ్వర్యంలో 36 మహిళా సంఘాలకు జూలై నెలలో విడుదల చేసిన





6కోట్ల50లక్షలరుణమంజూరుకు సంబంధించిన కార్యక్రమం ను శుక్రవారం సాయంత్రం నిర్వహించినారు.ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ,సీతారాంపల్లిలో మహిళా సంఘాలు బాగా పనిచేస్తున్నాయని, ఇప్పటివరకు 632 మంది మహిళలకు 6 కోట్ల 50 లక్షల రుణాలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు, మహిళా ముద్ర యోజన పథకం క్రింద 30 మంది మహిళలకు 15 లక్షల రూపాయల రుణాలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలని, అలా చేస్తే మరిన్ని, సదుపాయాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. అటల్ పెన్షన్ యోజన, పొదుపు పథకాలు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, వంటి, ప్రభుత్వ పథకాల పైన ప్రయోజనాలను వివరంగా వివరించారు. హెల్త్ ఇన్సూరెన్స్ పథకాలలో చేరడం ద్వారా 'క్యాష్ లెస్ పద్ధతి'లో భవిష్యత్తులో సంభవించే ఆరోగ్య ఇబ్బందుల నుండి రక్షణ లభిస్తుందని అన్నారు. అనంతరం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ రాజ మనోహర్ మాట్లాడుతూ, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఒక్క నెలలోనే మహిళా సంఘాలకు6.50కోట్ల రుణాలు ఇవ్వడం,అలాగేవివిధవృత్తులు నిర్వహించుకొనుటకు అదనంగా15 లక్షల రుణాలు ఇవ్వడం,ఇది మహిళల ఆర్థిక పురోభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్,మంచిర్యాల రీజన్ రుణాల ప్రధానఅధికారి రవి కిషోర్ రెడ్డి, సీతారాంపల్లి శాఖ మేనేజర్ నరసింహస్వామి, ఫీల్డ్ ఆఫీసర్ రవి, ఇతర బ్యాంకు సిబ్బంది, మెప్మా యొక్క టీఎంసీనాగరాజు,ఆర్పీలు,రుణాలు పొందిన మహిళాసభ్యులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**బైసా టౌన్,ఆగస్టు 1,సూర్య మేజర్ న్యూస్:**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ సుభద్రనిలయం పులేనగర్ పాఠశాలలో సోషల్ సబ్జెక్టులో భాగంగా విపత్తుల నిర్వహణ అనే అంశంలో అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై ప్రయోగపూర్వకంగా అవగాహన కల్పించారు.నదిలో అనుకోకుండా పడితే ఎలా రక్షించాలి,ఇంట్లో సిలెండర్ లీక్ అయి ఫైర్ అయితే ఎలా ఆపాలి,భూకంపాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పై విషయాలను విద్యార్థులకు చాలా చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో బైంసా ఫైర్ ఆఫీసర్ రవి,ఫైర్ సిబ్బంది సాయి ప్రసాద్,శ్రీనివాస్,పాఠశాల ప్రధానాచార్యులు దేవేందర్,అకడమీక్ ఇంచార్జ్ ఎస్.పోతన్న, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా ప్రభుత్వ సేవలు మరింత సులభతరం

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
కామన్ సర్వీస్ సెంటర్ ల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభతరం అవుతాయని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ ను ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమంలో భాగంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు అమలు చేస్తుందని, ఈ క్రమంలో కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా ప్రభుత్వ సేవలు మరింత సులభతరం అవుతాయని, ప్రజలు ఈ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జైనూర్, లింగాపూర్, సిర్పూర్ – యు మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఇందిరమ్మ ఇండ్లు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గూడు కల్పించాలని కృషి చేస్తుందని, ఈ క్రమంలో అర్హులైన నిరుపేదలకు ఇల కేటాయించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధి పొందిన వారు నిర్మాణ పనులు త్వరగా చేపట్టి పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. గ్రామాలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, వర్షపు నీటి నిల్వలను తొలగించాలని, దోమల వృద్ధిని అరికట్టడంలో భాగంగా ఆయిల్ బాల్స్, బయోటెక్ స్ప్రే పిచికారీ చేయాలని తెలిపారు. ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. అనంతరం జైనూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం నిష్ణాతులైన అధ్యాపకులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### బెదిరింపులకు పాల్పడుతున్న

# వ్యక్తిపై పిడి యాక్ట్ నమోదు

**- నిందితుడు షేక్ సలీం ( క్రైంచి సలీం) అరెస్టు, చంచలగూడ జైలుకు తరలింపు**

**- ఆదిలాబాద్ వన్ టౌన్,రూరల్, మావల పోలీస్ స్టేషన్లో ఇతనిపై 8 కేసులు నమోదు**

**- డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**



**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**
రౌడీయిజం చేస్తూ, బెదిరింపులకు పాల్పడుతూ, మారనాయుధాలతో పబ్లిక్ స్థలాలలో విన్యాసాలు చేస్తూ, తీసిన వీడియోలను సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న షేక్ సలీం (30) క్రైంచి సలీంపై పిడి యాక్ట్ నమోదు చేసి అరెస్టు చేసి చంచల్ గూడా జైలుకు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియ చేశారు. నిందితునిపై ఇదివరకే ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో పోలీస్ స్టేషన్లో 8 కేసులలో ప్రధాన నిందితుడుగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో హత్య కేసు, రూరల్ పోలీస్ స్టేషన్ నందు(6 కేసులు) మారణాయుధాలతో విన్యాసాలు చేస్తు ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్న కేసు, ఆటో డ్రైవర్ ని కిడ్నాప్ చేసి రూమ్ లో బందించి బాధితుని బట్టలు విప్పదీసి, మూకుమ్మడిగా దాడి చేసి వీడియోలు తీసి విచక్షణారహితంగా కొట్టిన సందర్భంలో పలు కేసులు నమోదైన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా సెటిల్మెంట్లు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ వేధించిన సందర్భాలలో ఇతనిపై కేసు నమోదు అవ్వడం జరిగిందన్నారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తప్పు చేసిన వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలతో పీడీ యాక్ట్ సైతం నమోదు చేయడానికి వెనకాడ బోధని తెలిపారు. అదేవిధంగా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వారిపై, రౌడీయిజం చేసే వారిపై గంజాయి స్మగ్లర్లు, అమ్మేవారిపై తగు చర్యలను తీసుకుంటుందని తెలిపారు. నిందితుడు షేక్ సలీం (క్రైంచి సలీం )2019 సంవత్సరంలో హత్య కేసు 2025 సంవత్సరం రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఆమ్స్ యాక్ట్ కేసులు, రౌడీయిజం కేసు నమోదు అయినాయని తెలిపారు. ప్రవర్తన మార్చుకొని రౌడీలు, వ్యవస్థీకృత నేరాలు చేసే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి పరిశీలించడం జరుగుతుందని అదేవిధంగా నేరాలకు పాల్పడుతున్న వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ అరెస్టు లో ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్,రూరల్ ఎస్ఐ విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

## జేత్వాన్ బుద్ధ విహార్‌లో అన్నా భావు సాటే కు ఘన నివాళులు

**వాంకిడి ఆగస్టు 1,సూర్య మేజర్ న్యూస్:**
మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ద విహారలో దళిత నేత అన్నాభావు సాటె 105వ జయంతి వేడుకలను శుక్రవారం భారతీయ బౌద్ధ మహాసభ. అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ ప్రజలను బానిసత్వం, అంటరానితనం పట్టి పీడిస్తున్న సందర్భంలో అనేక పోరాటాలు సాగించారని అన్నారు. ఎక్కువగా చదువుకోకపోయినా అనేక నవలలు, కథ సంకలనలు, నాటికలు, జానపదాలు రచించారని. ఆయన రచనలతో కార్మిక వర్గాల జీవన విధానాలను కళ్లకుకట్టినట్లుగా వివరించారని తెలిపారు. కార్మిక వర్గాలను చైతన్య పర్చడంలో ఆయన కృషి గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్, మండల అధ్యక్షుడు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్. నాయకులు దుర్గం సునిల్, శ్యాంరావు, ప్రతాప్, రోషన్, దుర్గం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### - ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్

**చింతలమానేపల్లి,ఆగస్టు 1, సూర్య మేజర్ న్యూస్ :**
రేషన్ కార్డుల దరఖాస్తు, జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, అర్హత కలిగిన అందరికీ రేషన్ కార్డులు అందుతాయని ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని చింతలమానేపల్లి మండల కేంద్రంలో గల రైతుకు వేదికలో ఏర్పాటు చేసిన నూతన,కుటుంబ సభ్యుల చేర్పులతో రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని,అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు అందించి సంక్షేమ పథకాల లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన సంక్షేమ పథకాలలో రేషన్ కార్డుల జారీ ఒకటి అని, సుదీర్ఘకాలం తర్వాత రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం తరఫున అనేక సంక్షేమ పథకాలు వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళా సంక్షేమంలో భాగంగా మహాలక్ష్మిలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, గృహలక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తూ మహిళల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ పథకం క్రింద 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు అందిస్తామని, అర్హత కలిగి రేషన్ కార్డులలో పేరు లేని వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లయితే తహసిల్దార్, సిబ్బంది విచారణ జరిపి అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. చింతల మానేపల్లి మండలంలో 517 నూతన రేషన్ కార్డులు, 1 వేయి 187 మంది కుటుంబ సభ్యులను రేషన్ కార్డులలో చేర్చి మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా అందిస్తున్న ఉచిత సన్న బియ్యం ను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రేషన్ కార్డు ప్రామాణికంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ టి.మారుతి, ఇంచార్జి తహసిల్దార్ దౌలత్రావు, ఇన్చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్ రెడ్డి, సహాయపర సరఫరాల అధికారి సాదిక్, రెవెన్యూ సిబ్బంది,సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు దామెర రాజేందర్ పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

**- ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**

**-కలెక్టర్ ను కలిసిన జర్నలిస్టు నేతలు**




**మంచిర్యాల,ఆగస్టు 01,సూర్య మేజర్ న్యూస్ :**
హన్మకొండ జిల్లాలో ఇటీవల సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య,ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడుతాడి బాపురావు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ తదితరులు హన్మకొండ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు బనాయించిన తప్పుడు కేసు వివరాలను వారు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,రాజేందర్ గతంలో దాదాపు పదేండ్లు వివిధ పత్రికల్లో రిపోర్టర్‌గా పనిచేశారని, ప్రస్తుతం సొంత పత్రికను నడుపుతున్నారని,ఐనవోలు తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై రాజేందర్ పత్రికలో వరుస కథనాలు ప్రచురించారని తెలిపారు.దీనిని మనసులో పెట్టుకున్న ఐనవోలు తహశీల్దార్ రాజేందర్ పై కుట్రపన్ని పథకం ప్రకారం ఓ యూట్యూబర్ సహాయంతో పోలీసులతో కుమ్ముక్కై కావాలని తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. నీతి, నిజాయితీతో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. కావాలని ఒకరిద్దరు రాజేందర్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని,తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబర్ ను వదిలేసి ఏ తప్పు చేయని జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు అక్రమంగా కేసు బనాయించి వేధిస్తున్నారని అన్నారు.ఈ కుట్రపూరిత అక్రమ కేసు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టు రాజేందర్‌పైపోలీసులుపెట్టినకేసును ఉపసంహరింప జేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన భూములు, ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులకు బాధ్యులైన ఐనవోలు తహశీల్దార్, ఎస్ ఐలను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం,ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టు దామెర రాజేందర్ పై అక్రమ కేసు తొలగించక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాల్, సురేందర్, సభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఫిల్ గ్రంథావిష్కరణ కార్యక్రమం

**మంచిర్యాల టౌన్,ఆగష్టు 1,సూర్య మేజర్ న్యూస్:**

తెలుగు సాహిత్యంలో వినూత్న దృక్పథంతో రచించిన పరిశోధన గ్రంథాల ప్రాముఖ్యతను ఔన్నత్యంగా చాటుతున్న సందర్భంగా, తెలుగు విభాగం అధ్యాపకులు మోరె రాజు,కాకతీయ విశ్వవిద్యాలయంలో సమర్పించిన



"బి.ఎస్. రాములు 'చూపు' నవల ఒక పరిశీలన" అనే ఎం.ఫిల్ సిద్ధాంత గ్రంథం ప్రభుత్వ డిగ్రీ కళాశాల,మంచిర్యాలలో ఆవిష్కరించారు. ఈ గ్రంథావిష్కరణ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వంగ చక్రపాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ చక్రపాణి మాట్లాడుతూ,మోరె రాజు చేసిన ఈ పరిశోధన భావనాత్మకంగా,గంభీరంగా ఉండి,భవిష్యత్ తెలుగు సాహిత్య విమర్శలకు దిశానిర్దేశకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వైద్యుడికి సన్మానించిన కాలనీవాసులు

**గుడిహత్నూర్ ఆగస్టు 01 మేజర్ సూర్య న్యూస్:**

మండల కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలోనికి చెందిన తగిరే భగవాన్ లక్ష్మి ల కుమారుడు డాక్టర్ రాహుల్ డియం కార్డియాలజీ విభాగంలో అర్హత సాధించినందుకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడే శీలా కాలనీవాసులతో



కలిసి ఆయనను శాలువాతో సన్మానించి అభినందలు తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలోని వాసులు సురేష్, భీవాజీ,సమీర్,రాజు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అధికారి డాక్టర్ హరీష్ రాజ్

**మందమర్రి, ఆగస్టు 1, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అకస్మికంగా సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. శుక్రవారం దీపక్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన మందుల నిల్వలు, పరికరాలు, మౌలిక సదుపాయాలు, వైద్య సేవలను, వ్యాక్సిన్ వివరాలను, గోల్డ్ చైన్ సిస్టంను పర్యవేక్షించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు. చేసిన సంజీవని ఫొటోలను చూశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు వారి ఆధీనంలో ఉన్న ఉపకేంద్రములలో వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉండాలని, వ్యాధుల ప్రభావిత ప్రాంతాలలో మున్సిపల్ వార్డులలో వ్యాధులు ప్రబలకుండా అవగాహన కార్యక్రమాలు వైద్య శిబిరంలోని ఏర్పాటు చేయాలని, అదేవిధంగా వైద్యాధికారులు మందమర్రి మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నేటి నుండి ఏడు రోజులపాటు బ్రెస్ట్ ఫీడింగ్ వారోత్సవాల సందర్భంగా తల్లులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా అర్బన్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి వైద్య శిబిరంలో ఏర్పాటు చేయాలని, పాఠశాలల్లోని వంటగదిని, వంట సామాగ్రిని పర్యవేక్షణ చేసి తగు సూచనలు చేస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెల రోజుల గర్భవతులు ఈటీడీలు నమోదు చేసుకుని వారి వివరములను భద్రపరచుకుని రోజువారిగా సమీక్ష చేసుకోవాలని, అసంక్రమణ వ్యాధులు 30 సంవత్సరములు పైబడిన వారందరికీ పరీక్షలు చేసి వాటి వివరములను ఆన్లైన్లో నమోదు చేయలని, మందులు అందుబాటులో చేయడం చేయాలని ఆదేశించారు. అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న అవగాహన కార్యక్రమాలు ఐఇసి ఆక్టివిటీస్ పైన, వారు అవలంబించిన ఎక్సెల్ విధానం పట్ల సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మానస, డాక్టర్ జాన్వి సురేఖ, మోహన్, బుక్క వెంకటేశ్వర్, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత దార్శనికుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్

### - ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా మహిళా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**మందమర్రి, ఆగస్టు 1, సూర్య మేజర్ న్యూస్**

మహిళా రిజర్వేషన్ల కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన గొప్ప మహిళా దార్శినికుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని సిఈఆర్ క్లబ్బులో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా మహిళా కమిటీ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, సాంఘిక, విద్యా రంగాల్లో కూడా సాధికారత సాధించినపుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని, నేడు గ్రామీణ మహిళలు తమ హక్కుల కోసం అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. మంచిర్యాల జిల్లాలో మహిళా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నందుకు మహిళలను ఆయన అభినందించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకురి మధు మాట్లాడుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల హక్కుల కోసం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. జాతీయ కార్యదర్శి కొంకటి



లక్ష్మణ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులను ఆదర్శంగా తీసుకొని విద్య ద్వారా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ జ్ఞానిగా ఎదిగాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగు అత్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ మంచిర్యాల జిల్లా మహిళా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షురాలుగా సుంకరి లక్ష్మీ, అధ్యక్షురాలుగా బండ శాంకరి ఉపాధ్యక్షురాలుగా ఇడుగురాల పద్మజ, ఉప్పులేటి గోపిక, భాస్కరీ సునీత, సుహాసిని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గొట్టె స్వర్ణ, సంయుక్త కార్యదర్శులుగా దరిపల్లి స్వరూప, దుర్గం భాగ్యలక్ష్మి, ఆవునూరి కవిత, సమీండ్ల లక్ష్మి ప్రచార కార్యదర్శిలుగా పులిపాక భాగ్యలక్ష్మి, గాజుల స్వర్ణ లత, సల్లూరి భవాని, సునత్కారి మాధురి, జిల్లా కోశాధికారిగా రేండ్ల రుక్మిణి, జిల్లా కార్యవర్గ సభ్యురాళ్లుగా కట్ల భాగ్యలక్ష్మి, సురమళ్ళ జ్ఞానలీల, దాసరి శోభారాణి లను ఎన్నుకున్నారు. అనంతరం వారిచేత అంబేద్కర్ ప్రమాణం చేయించారు. అంబేద్కర్ యువజన సంఘ మహిళా విభాగం అధ్యక్షురాలు బండ శాంకరి మాట్లాడుతూ జాతీయస్థాయిలో మహిళా బిల్లును ప్రవేశపెట్టి అమలు కోసం మద్దతు ఇచ్చిన మొట్టమొదటి రాజకీయవాది బాబాసాహెబ్ అంబేద్కర్ అని మహిళలకు విద్యా సామాజిక ఆర్థిక రంగాల్లో సమాన హోదా కల్పించి వారిని ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని మహిళలకు వారసత్వం ఆస్తి హక్కులు కల్పించి పునర్వివాహ చట్టాన్ని తీసుకొచ్చిన వ్యక్తి అంబేద్కర్ అని, ఆయనను ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ యువజన మహిళా విభాగ సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అసంపల్లి శ్రీనివాస్, కొల్లూరి రవి కుమార్, జిల్లా నాయకులు మామిడిపల్లి అంజయ్య, జాడి నరేష్, మద్దెల నర్సింహులు, కోటపల్లి మండల అధ్యక్షుడు కుమ్మరి రాజేందర్, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శంకరయ్య పదవీ విరమణ సన్మానం

**శ్రీరాంపూర్, ఆగస్టు 01, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ విభాగంలో డిప్యూటీ సూపరింటెండెంట్ గా పనిచేసీ పదవి విరమణ పొందిన శంకరయ్య ఎస్ అండ్ పిసి కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎం శ్రీనివాస్ శుక్రవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, 36 సంవత్సరాల సుదీర్ఘంగా సింగరేణి సంస్థకు తన సేవలు అందించిన




శంకరయ్య అభినందనీయులని, సంస్థ అభివృద్ధిలో వారు చేసిన కృషిని కొనియాడదగినదని వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పనిచేయాలని అలాగే వారి యొక్క శేష జీవితం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, సెక్యూరిటీ విభాగాధిపతి జక్కా రెడ్డి, ఇన్స్పెక్టర్లు రామిరెడ్డి, రాజన్న, ఏఐటియుసి నాయకులు బద్రి బుచ్చయ్య, సెక్యూరిటీ విభాగ పిట్ కార్యదర్శి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పోలీసులకు, విధులలో వ్యత్యాసాలు ఉండవు

### -ఆర్.బి.వి.ఆర్.ఆర్ డైరెక్టర్ అభిలాష బిస్త్

**నస్పూర్, ఆగస్టు 1, సూర్య మేజర్ న్యూస్:**

మహిళ పోలీసులకు విధులలో, వ్యత్యాసాలు ఉండవు అని, పురుష పోలీసులతో సమానంగా, మహిళా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించడానికి



సిద్ధంగా ఉండాలని, ఫంక్షన్ వర్టికల్స్ లోని అన్ని విధులు చేయాలని, ఆర్.బి. వి.ఆర్.ఆర్ డైరెక్టర్ అభిలాష బిస్త్ అన్నారు. శుక్రవారం రోజున సిసిసి నస్పూర్ సింగరేణి అతిది గృహంలోని కాన్ఫరెన్స్ హాల్ లో రామగుండం కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధి లోని డీసీపీ,ఏసీపీ, ఎస్.హెచ్.ఓ మహిళా పోలీస్ అధికారులు,సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం డీసీపీ,ఏసీపీ,ఎస్. ఎచ్ఓ మహిళా పోలీసు సిబ్బందితో డ్యూటీలు, పోస్టింగ్‌లు, సెలవులు, పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న డ్యూటీ ల గురించి చర్చించారు. పని చేయు ప్రదేశం లో సమస్యలు,కుటుంబ తరుపున ఏవైనా సమస్యలు ఉన్నవా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ విధులలో పురుషులు,మహిళా విధులు అని వేరు వేరు లేవు అన్నారు. పోలీస్ శిక్షణ సమయంలో పురుషులతో సమానంగా మహిళలకు శిక్షణ ఉంటుందని అక్కడ అందరు సమానంగా భావిస్తారన్నారు. క్షేత్ర స్థాయి డ్యూటీల విషయంలో అలా చేయడం లేదు అన్నారు. పోలీస్ స్టేషన్ లలో రిసెప్షన్,రికార్డు వర్క్,సిసిటిఎన్ఎస్ టెక్ టీమ్,ఇతర పోలీస్ స్టేషన్ లో విధులతో పాటు బయట డ్యూటీ లు కమ్యూనిటీ పోలిసింగ్ ప్రోగ్రాం,బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్, పిటిషన్



ఎంక్వయిరీ,కోర్ట్ డ్యూటీ,సమాన్స్,మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్,క్రైమ్ డ్యూటీ లు,ఎస్కార్ట్ డ్యూటీ,ట్రాఫిక్ డ్యూటీ లు,బందోబస్త్ డ్యూటీ లు పురుషులతో సమానంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎప్పుడు తప్పకుండ నీట్ టర్న్ అవుట్ మెయింటైన్ చేయాలని, పోలీస్ స్టేషన్ లో స్కూటీ లు ఏర్పాటు చేయాలని,మహిళా సిబ్బంది కి డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్,ఏసీపీ ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లా రెడ్డి,మంచిర్యాల జోన్ సీఐ,ఇన్స్పెక్టర్ లు,ఎస్ ఐ లు, మహిళ సబ్ ఇన్స్పెక్టర్ లు,మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వంతో మహిళకు ఆర్థిక సహాయం చేసిన పోలీసులు

**కాగజ్నగర్, ఆగస్టు 01, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీసులు మీకోసం లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దహెగాం పోలీస్ స్టేషన్ పరిధిలో వర్షాకాలం ప్రభావంతో పాటు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఒక మహిళకు దహెగాం ఎస్ఐ. విక్రమ్ స్పందించి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం ను పోలీస్ స్టేషన్ సిబ్బంది తో కలిసి శుక్రవారం అందించారు.



## మృతుని కుటుంబానికి అండగా
# మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

**కాగజ్నగర్, ఆగస్టు 1, సూర్య మేజర్ న్యూస్:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని పెంచికల్పేట్ మండలం చెడ్వాయి గ్రామానికి చెందిన కోనేరు వీరాభిమాని చింతపూరి సత్తయ్య ఇటీవలే స్వర్గస్తులైనారు, విషయం తెలుసుకున్న సిర్పూర్ మాజీ



ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శుక్రవారం వారి కుటుంబాన్నీ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, కార్యకర్త సత్తయ్య తో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని మృతుని ఇద్దరి కూతుర్ల చదువు తానే చూసుకుంటానని, ప్రస్తుతం ఆరు నెలలకు కావలసిన నిత్యావసర సరుకులు అందజేస్తానని వారి కుటుంబానికి ఏ అవసరం వచ్చిన నేను అండగా ఉంటానని వారికి ధైర్యం కల్పించారు.

## వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేతదారులు సదస్సుకు హాజరుకావాలి
## ఆగస్టు 4న జిల్లా సన్నాహక సదస్సు, విజయవంతం చేయాలని పిలుపు

**కాగజ్నగర్ 1 ఆగస్టు సూర్య మేజర్ న్యూస్**
కాగజ్‌నగర్ పట్టణంలో యంఆర్‌యస్ జిల్లా ఇన్‌చార్జి గుండా థామస్



మాదిగ ఆధ్వర్యంలో పెన్షన్‌లపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈ నెల 4న కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో జరిగే జిల్లా సన్నాహక సదస్సుకు హాజరవుతున్నారని తెలిపారు. వికలాంగుల సంఘ నాయకులు, ఒంటరి మహిళలు, చేనేత పెన్షన్‌దారులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఇన్‌చార్జి మంత్రి మల్లేష్, విహెచ్‌పియస్‌జిల్లా అధ్యక్షుడు బందు మూర్తి, తాలూకా ఇన్‌చార్జి జల్లంపల్లి శ్రీనివాస్, పట్టణ ఇన్‌చార్జి వేల్పుల ప్రదీప్, బీసీ సంఘం నాయకుడు చింద్రాం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్నగర్, ఆగస్టు 1 , సూర్య మేజర్ న్యూస్**



న్యూ ఢిల్లీ లోని కేంద్ర మంత్రి బండి సంజయ్ యొక్క అధికారిక నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి ప్రతిపాదనలు ఆయనతో చర్చించడం జరిగింది. అనంతరం ఆరె సంఘం నాయకులతో కలిసి ఆరె కులస్తులను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంకాపురే గణపతి, డోకె దామోదర్, ఎలకరి దామోదర్, ఎల్ములే మల్లయ్య, సత్పుతే తుకారాం, లోనరే రవీందర్, దుబ్బుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణప్రభుత్వం జారీ చేసిన పని గంటల పెంపు జి.వో 282 ను రద్దు చేయాలని

**-ఏఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయమల్లు**
**-కార్యదర్శి పోచమల్లు డిమాండ్**

**శ్రీరాంపూర్, ఆగష్టు 01, సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పని గంటల పెంపు జి.వో నెం.282 ను వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుకాణాలు స్థాపనల చట్టం 1988 లోని సెక్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గం.ల పని దినాన్ని 10 గం.లకు పెంచుతూ జులై 5న జి.వో. 282 విడుదల చేసి, 10 గం.ల పని దినాన్ని చట్టబద్ధం చేసింది. ఈ జి.వో పెట్టుబడిదారులు, కార్పోరేట్ల సంస్థల ప్రయోజనాలు, లాభాల కోసమే ఉద్దేశించబడిందన్నారు. ఈ జి.వో అమలయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురవుతారనీ అన్నారు.ఈ జి.వోలో కార్మికుల రోజువారి పని గంటలను 8 గం.ల నుండి 10గం.లకు పెంచింది. వారంలో 48 గం.ల పని దినం మించరాదని పేర్కొన్నది.అదే సందర్భంలో ఓవర్ టైం ప్రతి మూడు నెలలకు 144 గంటలు మించకుండా ఉండాలని తెలిపింది. ఈ జి.వో వల్ల



సులభతర వ్యాపారంకు దోహదపడుతున్నది. ప్రభుత్వం చెబుతున్నది. ఇది పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్నది తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చదనీ అన్నారు. కార్మిక రంగంలో సంస్కరణలు అమలు పేరుతో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పటికే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు ఉవ్విళ్ళూరుతున్న సందర్భంలో ఆ లేబర్ కోడ్లో ప్రతిపాదించిన 10 గం.ల పని దినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం జి.వో.282 రూపంలో ముందుకు తీసుకరావడం దుర్మార్గ చర్యగా భావిస్తూ జులై 9 న దేశ వ్యాపిత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను మరింత రెచ్చగొట్టే విధంగా తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జి.వో నెం.282 తీసుకువచ్చి 8 గంటల పని 10 గంటలకు పెంచడం దుర్మార్గమైన వైఖరి అని వెంటనే జీ.వో నెం.282 ను వెనక్కి తీసుకుని రద్దు చేయాలని. తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

## ఏఐటియూసి ఆధ్వర్యంలో ఏరియా వ్యాప్తంగా ధర్నా

**-కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతులు**

**మందమర్రి, ఆగస్టు 1, సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. శుక్రవారం ఏరియాలోని కేకే5, కేకేఓసి, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్, సివిల్ డిపార్ట్ మెంట్, జనరల్ మేనేజర్ కార్యాలయంలో, ఎస్%ఓ% పీసీ విభాగాల్లో ధర్నా చేపట్టి అనంతరం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్ లు మాట్లాడుతూ సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సంస్థ సాధించిన లాభాలను తక్షణమే ప్రకటించి కార్మికులకు లాభాల వాటాని చెల్లించాలని, కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలని, మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులను వెంటనే చెల్లించాలని, కార్మికులకు నాణ్యమైన బూట్లను రక్షణ పరికరాలు అందించాలని డిమాండ్



చేశారు. సిపిఆర్ఎమ్ఎస్ ద్వారా రిటైర్డ్ కార్మికులకు ఇచ్చే హాస్పిటల్ వైద్య సేవలు కోసం చార్జీలు వసూలు చేయకూడదని, రిటైర్ కార్మికులకు బెనిఫిట్స్ లను వెంటనే చెల్లించాలని, ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్ లలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించి హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, పెర్క్స్ పై ఆదాయం పన్నులు యాజమాన్యం భరించాలని, కార్మికులకు విటమిన్స్ పెంపు కోసం క్యాంటీన్ లలో గ్రుడ్డు, బ్రెడ్డు తో పాటు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలనే డిమాండ్లతో అధికారులకు వినతి పత్రాలు అందజేశామని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తే మున్ముందు ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేకే 5 ఫిట్ సెక్రటరీ గాండ్ల సంపత్, మర్రి కుమారస్వామి, పారిపల్లి రాజేశం, కలువల శ్రీనివాస్, కే ఓదెలు, సృజన, గీతిక, పారుపల్లి సంజీవ్, సోమిశెట్టి రాజేశం, ఎగ్గేటి రాజేశ్వరరావు, సివి రమణ, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, తోట వెంకటస్వామి, విక్రమ్ సింగ్, సత్యనారాయణ, సాధనవేణి ప్రభాకర్, రాజేష్ యాదవ్, ఫిట్ కార్యకర్తలు, కార్మికులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల రక్షణలో ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల పాత్ర అత్యంత కీలకమైనది

**శ్రీరాంపూర్ ఆగష్టు 01, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ శ్రీరాంపూర్ వృత్తి శిక్షణ కేంద్రంలో, శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న భూగర్భ, ఉపరితల గనుల వివిధ విభాగాల ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లకు 12 రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లుకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి స్ట్రక్చర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ సింగరేణి వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియాలో ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. సింగరేణి ఉత్పత్తి చేస్తున్న బొగ్గును రక్షణతో




వెలికితీయడానికి ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లు చేస్తున్న కృషి అత్యంత విలువైనదని కొనియాడారు. భూగర్భ, ఉపరితల గనులలో ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లు ముందు ఉండి అక్కడి పరిస్థితులను అర్థం చేసుకొని బొగ్గు వెలికితీత కార్యక్రమాలను మొదలు చేస్తారని, భూగర్భ, ఉపరితల గనులలో ఏమైనా ప్రమాద పరిస్థితులు ఉంటే బొగ్గు వెలికితీత కార్యక్రమంలో తగిన రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఉద్యోగుల రక్షణలో కూడా వీరి పాత్ర అత్యంత కీలకమైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, వృత్తి శిక్షణ కేంద్రం మేనేజర్ కమురుద్దీన్, రామ్ రావు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ సాధించిన లాభాలను వెంటనే ప్రకటించాలి

**శ్రీరాంపూర్, ఆగష్టు 01, సూర్య మేజర్ న్యూస్:**
గోదావరిలోయ బొగ్గు గాని కార్మిక యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కే. విశ్వనాథ్ శ్రామిక శక్తి గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్టియు) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం పోషమల్లు తిలక్ నగర్ ఐఎఫ్టియు ఆఫీసులో ఐఎఫ్టియు, ఎఐఎఫ్టియు సంఘాల సమావేశంలో కె విశ్వనాథ్, ఎం పోష మల్లు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ 2024-2025 వార్షిక లాభాలు గడించి దాదాపు 4 నెలలు గడుస్తుందని యజమాన్యం లాభాలను ప్రకటించటంలో అలసత్వం ఆలస్యం ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు సింగరేణి యాజమాన్యం పై ఒత్తిడి తీసుకొచ్చి లాభాలను వెంటనే ప్రకటించేట్లు చేయాలన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కార్మిక లాభాలను ప్రకటించి కార్మికుల వాటా 40 శాతం చెల్లించాలన్నారు. సింగరేణి కంపెనీ లాభాలను ప్రకటించక పోవడంపై కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారనీ సింగరేణి లోని అన్ని కార్మిక సంఘాలు సింగరేణి యాజమాన్యం పై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి లాభాలను ప్రకటించే విధంగా కృషి చేయాలని సింగరేణిలో పనిచేస్తున్న అన్ని కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బి రామచందర్, బి ఈ ముత్తన్న, ఆర్. రాజు, ఈ రాయపోషం తదితరులు పాల్గొన్నారు.

